# NCC Care Taking Officer Promoted to Associate NCC Officer

27.02.2018

ద్రావిడ విశ్వవిద్యాయలంలో మొట్టమొదటి ఎన్‌సిసి కేర్‌టేకర్ ఆఫీసర్‌గా 2016లో బాధ్యతలు చేపట్టిన శ్రీకుమార్ గారు మహారాష్ట్రలోని నాగపూర్ ఎన్‌సిసి ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకుని అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. ఈయన 2017 నవంబర్ 25 నుండి 2018 ఫిబ్రవరి 24 వరకు మూడు నెలల పాటు ట్రైనింగ్ పొంది విశ్వవిద్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్‌గా ఈయనకు ట్రైనింగ్ సెంటర్ వారు అప్పగించిన ఎన్‌సిసి పతాకాన్ని తీసుకుని వచ్చి ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ... నేను ఉపాధ్యక్షులుగా ఉన్న సమయంలో ఎన్‌సిసి శాఖ కేటాయింపబడడం, కేర్‌టేకర్ ఆఫీసర్‌గా నియమింపబడిన వ్యక్తి ట్రైనింగ్ పూర్తి చేసుకుని అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్‌గా వస్తూ గౌరవప్రదమైన, ప్రతిష్టాత్మకమైన ఎన్‌సిసి పతాకాన్ని నా ఆధ్వర్యంలో అప్పజెప్పడం చాలా సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. 2016లో ఎన్‌సిసి బెటాలియన్ కేటాయించినప్పటి నుంచి మొదటి విడతగా 33 మందిని చేర్చుకోగా వీరిలో 26 మంది 'బి' సర్టిఫికేట్‌ను పొందారని తెలిపారు. తరువాత వీరు 'సి' సర్టిఫికేట్‌ను అర్హత పొందవలసి ఉంటుందన్నారు. రెండవ విడతగా 63 మంది చేరి ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, ఎన్‌సిసి ఇన్స్‌స్ట్రక్టర్ మణివేలు పాల్గొన్నారు.

